# ప్రమోషన్

దినకర్




కొత్తగా వచ్చిన మునిసిపల్ ఇంజనీరు సుబ్బారావు నిజంగా కల్పవృక్షం అయ్యాడు గోపాల్‌కు చీకట్లో కొట్టుమిట్టాడే తనకు చిరుదీపంలా ప్రాకే తీగకి ఆశ్రయ వృక్షంలా కన్పించాడు, ఇంజనీరు సుబ్బారావు

అనుకోకుండా జరిగిపోయింది ఆ సంఘటన.

వాటర్ వోవర్ హెడ్ టాంక్ నిర్మాణం జరుగుతోంది శ్రీనివాసనగర్‌లో

మునిసిపల్ కాంట్రాక్టరు బడేమియ్యా క్రింద పని చేసే రెగ్యులర్ కూలీలలో గోపాల్ కూడా వున్నాడు

కంకర పోసేవాళ్ళు సిమెంటూ ఇసుక కలిపే వాళ్ళూ కాంక్రీటు మిక్సింగ్ చేసేవాళ్ళు తిరనాళలా పని సందడిగా జరిగిపోతోంది

కమీషనరూ ఇంజనీరూ తనిఖీకి వచ్చేరు అక్కడక్కడా తనిఖీ చేయటం ఇంజనీరు కొన్ని వివరాలని కమీషనర్‌కి ప్లానులో చూపించి వివరించటం అంతా అయిపోయింది కమీషనరు వెళ్ళిపోయాడు జీపులో

ఓ చెట్టు నీడన కుర్చీలో కూర్చున్నాడు ఇంజనీరు

ఇదుగో లోకేశం! కాస్త ఆ మేస్త్రీని ఇలా పిలువు అని వర్క్ సూపర్‌వైజర్ని పురమాయించాడు

అలాగే సర్ అంటూ లోకేశ్వరరావు మేస్త్రీని పిలిచాడు

నమస్కారం సార్! పిలిచారట? వినయంగా అడిగాడు వచ్చిన మేస్త్రీ

ఉదయమూ సాయంత్రమూ ఓ గంట మనింటి వద్ద కాస్త పని సాయానికో మనిషి అవసరమయ్యా! ఆ ఎన్నెమ్మార్సలో ఎవడేనా కాస్త అణుకువగా వుండేవాణ్ణి పంపించు ఆదేశించాడు సౌమ్యంగానే

ఎన్నెమ్మార్సు ఎవరూ ఈ పనికి అపాయింట్ కాలేదు సార్! అయినా కాంట్రాక్టర్ బడేమియ్యాకు చెప్పి ఒక లేబర్ని పంపే ఏర్పాటు చేస్తాను సార్!

అలానే ఏదో ఒకటి చూడు!

మేస్త్రీ వెళ్ళిపోయాడు

కాస్సేపటికి ఇంజనీరు సుబ్బారావూ వెళ్ళిపోయాడు

ఉదయం ఏడు గంటలు కావస్తోంది సుబ్బారావు తన క్వార్టర్‌లో బయటి వసారాలో కాఫీ తాగుతూ పేపరు చూస్తూ కూర్చున్నాడు

అనుకోకుండా గేటు వైపు చూచినపుడు దగ్గర్లోనే గోపాల్ నిలబడి వుండటం గమనించాడు

సుబ్బారావు తన వైపు చూడగానే నమస్తే సార్! అన్నాడు చాలా వినయంగా

నమస్తే! ఏం కావాలి ఇంత పొద్దుటే వచ్చావు? అనడిగాడు సుబ్బారావు అతని మాటల్లో ఏదో విసుగు వినిపించింది

తమరు రమ్మన్నారట సార్! బడేమియ్యా పంపాడు నన్ను! మళ్ళీ అంతే వినయంగా జవాబు

ఏ బడేమియ్యా? ఎవరు రమ్మన్నారుట? సహజమైన మతిమరుపు తోడు విసుగు మళ్ళీ

కాంట్రాక్టరు బడేమియా సార్!

కాంట్రాక్ట్ మాట వినగానే ఛప్పున స్ఫురించింది సుబ్బారావుకి కాంట్రాక్టర్లకి ఇంజనీర్లకి వున్న సంబంధం అలాంటిది!

గోపాల్‌ని ఎగాదిగా చూచేడు ఇరవై ఏళ్ళుంటే మహా గొప్ప కాస్త ఛాయ నలుపు మధ్యస్తంగా వుంటాడు ఎత్తూ లావూ సన్నాలలో అరకొరగా చదివి మానేసి కూలీగా వచ్చుంటాడు అనుకున్నాడు సుబ్బారావు

ఓహో! నువ్వేనా? నీ పేరు ఇప్పుడు మాటల్లో వినుగు లేదు

గోపాల్ సార్!

పేరు మంచిదే! కూలీగా పనిచేస్తున్నావు! ఫ్! సరేలే! అక్కడికేం పొనక్కర్లేదు గానీ ఐతేమియ్యాకు నేను చెబుతా నీ కూలీ సక్రమంగా ఇస్తాండమని రోజూ ఉదయమూ సాయంత్రమూ యిక్కడికే వస్తూండు ఏం?

అలాగే సార్! చేతులు కట్టుకుని అక్కడే నిలబడ్డాడు గోపాల్

సుమిత్రా! కేకేడు సుబ్బారావు

పిలిచారా? అంటూ ఓ లావుపాటి కాస్త వచ్చింది లావుగా వున్నా ముఖంలో సొగసూ సౌమ్యతా ఇల్లాలి లక్షణం పూర్తిగా కానవస్తున్నాయి

అదుగో వాడొచ్చాడు నీకేమం పని సాయం కావాలో వాడితో చెప్పి చేయించుకో! అస్తమానమూ ఇహ నన్ను గోజమాకో

సరేలెండి! అంటూ రారా నాయనా! అటు తిరిగి దొడ్డి వాకిట రా దారి చూపింది సుమిత్ర

గోపాల్ అటు వెళ్ళేలోగానే ఇంట్లోంచి సుమిత్ర వెళ్ళి అక్కడ నిలుచుంది

అటు కూర్చో! సిగ్గేమీ పడద్దు! కూర్చో!

గోపాల్ కాస్త ఇబ్బంది ఫీలవుతూనే చెట్టు నానుకు కూర్చున్నాడు

పేరేమి? అడిగింది

గోపాల్ చెప్పాడు అమ్మా నాన్నల మొదలు గోపాల్ ఇంటి విషయాలన్నీ అడిగింది

పనేమీ చెప్పకుండా ఇవన్నీ అడుగుతుందేం ఈవిడా? అనుకుంటూ అన్నిటికి ఓపిగ్గా వినయంగా విసుక్కోకుండా జవాబు చెప్పాడు గోపాల్

చాలా పెద్ద కుటుంబమేరా నీది! ఏం చదువు కున్నావేమి! ఎంతో సానుభూతిగా అడిగింది సుమిత్ర

ఆఁ ఏం చదువుల్లెండి అమ్మగారూ! చదవా లన్నా చదివించలేరుగా మా అమ్మానాన్నలు! మధ్యే చదువాపేశాను

పాపం! ఏ దారీ లేక యిలా కూలీగా చేరావన్న మాట!

పని చెప్పండమ్మగారూ!

ఏముందిలేరా గోపాలూ! నీ కథ వింటుంటే ఎంతో యిదనిపిస్తోంది నాకు! ముందు కాఫీ తాగు పని తర్వాత చెబుతా నంటూ బలవంతంగా కాఫీ యిచ్చింది

కవలలు

## విచిత్రమైన మనస్తత్వం

మా చిరంజీవులు అవంతి స్రవంతి పది నిమిషాల తేడాతో జన్మించారు నేను ఉద్యోగస్తు రాలి నవటం వల్ల వీళ్ళను పెంచడం కాస్త శ్రమగానే అనిపించేది. నేను ఆఫీసు కెళ్ళిన సమయంలో మా అత్తయ్యగారు ఆయా వీళ్ళిద్ద రిని కంటికి రెప్పల్లా కాపాడే వారు

ఇప్పుడు వీరికి అయిదు సంవత్సరాలు చిన్నప్పటి నుండి వీళ్ళది విచిత్రమైన మనస్తత్వం ఒకరి కంటి ఒకరు దేనిలోను తక్కువ కాకూడదను కుంటారు అందుకనేమో ఇద్దరు ఒకరినొకరు అక్క అనే పిలుచుకుంటారు ప్రొద్దున లేచిన మొదలు ప్రతిదానికి పోటీ పడుతూ అలకల చిలకల్లై కూర్చుంటారు అలా అని ఇద్దరూ సఖ్యతగా ఉండరనుకోకండి కుదిరితే జత అబ్బో మనల్నే ఒక ఆట పట్టించేస్తారు అవంతి ఉత్త అల్లరి స్రవంతి మాత్రం నెమ్మది అయితే అవంతి చేసే



అల్లరి వల్లే ఇద్దరి మధ్య పేచీలొస్తుంటాయి

ఏది ఏమైనా వీరి అల్లరి ఆటలు పాటలు మమ్మల్నెంతో మురిపిస్తుంటాయి కవలల్ని పెంచడంలో అదో విధమైన థ్రిల్ ఉంది

జి అనూరాధ
(విశాఖపట్నం)

గోపాల్ కాఫీ తాగి గ్లాసు కడిగేందుకు నీళ్ళ బాల్చీ వద్దకు వెళ్ళబోయాడు

అక్కడ పెట్టవోయ్ ఆ పనికి పనిమనిషి వస్తుందిలే! నువ్వు బజారెళ్ళి మార్కెట్లో ఈ కూర గాయలు తీసుకురా! అంతలో బాబూ బేబీ వస్తారు వాళ్ళని తయారు చేశాక కాన్వెంటులో విడిచి వస్తువుగానీ– ఏం?

అట్లే అమ్మగారూ! అంటూ గోపాల్ మార్కెట్టుకి వెళ్ళిపోయాడు

మార్కెట్టు నుండి కూరగాయలు తెచ్చి సుమిత్ర కిచ్చి మిగిలిన చిల్లర వాపసు చేయబోయాడు

ఏమిటేమిటీ! పదిలో చిల్లర మిగిలిందా? ధరలేవీ ఉన్నట్టుండి పడిపోలేదు కదా! అన్నీ నవనవలాడుతున్నాయి చచ్చూ పుచ్చూ కూడా కావాయె! ఎలా మిగిలిందయ్యా చిల్లర? నోరు నొక్కుకుంటూ అడిగింది సుమిత్ర ఆశ్చర్యంగా

అదేంటమ్మా! ఎంత పెరిగితే మాత్రం రూపాయలు తేడా రాదుగా! ఎప్పుడూ వుండే రేటుకే తెచ్చాను ఇంద తీసుకోండి చిల్లర! వినయంగా అన్నాడు గోపాల్

ఉంచుకోలే అంటూ కూరగాయలు లోపలికి తీసుకువెళ్ళిందిసుమిత్ర అంటేరోజూ ఆ వెధవలు కమిషన్ కొట్టేస్తున్నారన్న మాట! పైగా కాఫీ కనీ మళ్ళీ ఇప్పించుకు వెళతారు ముచ్చు వెధవలు! ఈ అబ్బాయి ఎంత మంచివాడు అనుకుంది

బాబూ బేబీలని ముస్తాబు చేసింది కేరియర్లు చేతికిచ్చి సైకిల్ మీద కాన్వెంట్‌లో విడిచి రమ్మని చెప్పింది గోపాల్‌తో అతనూ వెంటనే అలా చేసి వచ్చేశాడు

ఇంకేమైనా పని చెప్పండమ్మా! అన్నాడు

ఒక్కటే పని! కాస్సేపలా షికారుకొట్టి రా అన్నం తిని ఇంటికి వెళుదువు కానీ సాయంత్రం నాలుగున్నరకి వచ్చి అబ్బాయినీ అమ్మాయినీ తీసుకు వత్తువు కాస్సేపు వాళ్ళని ఆడించి వెళుదువు అంది సుమిత్ర

అలాగేనమ్మా! అని గోపాల్ బయటికి వెళ్ళిపోయాడు

* * * *

సాయంత్రమైంది దాదాపు ఆరు గంటలు కావచ్చింది

ఇంజనీర్ సుబ్బారావు మునిసిపల్ జీప్ దిగి ఇంట్లోకి వచ్చాడు

ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది

సుమిత్రా ఇదేంటి ఇల్లంత నిశ్శబ్దంగా వుంది? పిల్లలు రాలేదా కాన్వెంటు నుండి ఇంకా? వాడు రాలేదా? అరుస్తున్నంత స్వరంతో ప్రశ్నలు గుప్పిస్తూ లోపలికి వెళ్ళాడు

వచ్చారులెండి! అన్నిటికి అలా తారస్థాయేనా? కాస్త నెమ్మది అలవాటు చేసుకోరాదూ! గోపాల్ వాళ్ళని ఎక్కడో ఆడించేందుకు తీసుకువెళ్ళాడు కానీ! సుమిత్ర కాఫీ కలిపిస్తూ అంది

సుబ్బారావు కాఫీ తాగి మేడ మీదకు వెళ్ళి

పోయాడు

అక్కడ జరుగుతున్న తంతు చూచి విస్తుపోయాడు క్షణం తాను వచ్చింది తెలియకుండా ఓ మూలకు ఒదిగి నిలబడ్డాడు

గోపాల్ చక్కగా ఇంగ్లీషు చదివి పిల్లలకి చెబుతున్నాడు

వాళ్ళేమేమో అడుగుతుంటే ఆ పసి మనసులకి అర్థమయ్యేలా విసుక్కోకుండా ఏమేమో వింతలూ విడ్డూరాలూ కథలుగా చెప్పేస్తున్నాడు

సుబ్బారావు చప్పుడు చేయకుండా క్రిందకు దిగి వచ్చి సుమిత్రని పిలిచాడు

మళ్ళీ ఏమయిందండీ?

ఏమీ కాలేదు కానీ అలా పైకి వెళ్ళి ఏం జరుగుతూందో చూచిరా కాస్త! ఆదేశించాడు

అర్థం కానట్లు చూచింది

వెళ్ళమన్నానా? పురమాయించాడు సుబ్బారావు

సుమిత్ర ఆత్రంగా వెళ్ళింది ఆనందంగా తిరిగి వచ్చింది

నేను చెప్పలేదుటండీ! గోపాల్ చాలా మంచి అబ్బాయి మంతో అబద్ధం చెప్పాడు కానీ బాగా చదువుకున్నాడులానే వుంది! ఏదైనా మంచి ఉద్యోగం చూడండి పాపం ఆ కూలీ పనీ ఈ సర్వెంట్ నౌఖరీ ఏమిటీ?

ఊఁ ఊఁ కొస్త ఆగు మరీ అంత తొందర పనికి రాదు అన్నాడు సుబ్బారావు

* * * *

సుబ్బారావుకి ట్రాన్స్‌ఫర్ వచ్చింది

ఎక్కడో కానని మూలకి వస్తే మరో మంచి చోటుకి వేయించుకొనే ప్రయత్నం చేద్దామని హైద్రాబాద్ బయలుదేరాడు

ప్రస్తుతం వున్న చోట రిలీవయ్యాడు జాయి



## లాహోర్‌కి లతా

సుప్రసిద్ధ నేపథ్య గాయని లతామంగేష్కర్‌ను పాకిస్తాన్ అక్కడ కచేరీలు చేయమని ఆహ్వానిస్తోందట అంటే కచేరీలను టి వి కోసం యిచ్చేందుకు పాకిస్తాన్ టెలివిజన్ సంస్థ ఈ గాన కోకిలను పిలిపిస్తున్నది!

అక్కడి సంగీత ప్రియులను తన గాన మాధుర్యంతో ఓలలాడించేందుకు లతను పిలిపించాలన్న టి వి ప్రతిపాదనలను ప్రధాన మంత్రి శ్రీమతి బెనజీర్ భుట్టో ఆమోదించారట కూడా ఆమెను ఆహ్వానించేందుకు త్వరలో పాకిస్తాన్ బృందం ఒకటి బొంబాయికి వస్తున్నది!

నయ్యేందుకు సమయం వుంది ఆ వ్యవధిలోనే మార్పించుకోవాలని సుబ్బారావు తాపత్రయం

సుమిత్ర చాలా దిగులుగా కనబడింది సుబ్బారావు హైదరాబాద్ వెళ్ళే రోజు

సుమిత్రా నీవెందుకలా వున్నావు? మనకేం బదిలీలు క్రొత్తా? అనునయిస్తూ అడిగాడు సుబ్బారావు

అది కాదండీ! అంది సుమిత్ర

ఓహో వెళ్ళాల్సిన ఊరు బాగో లేదనా? అందుకేగా వెళుతూన్నా! ఆ ఊరు కాకుండా మంచి చోటుకే మార్పుకు వస్తాగా? అది మాత్రం గ్యారంటీ! మనం హైద్రాబాద్ వెళితే కాని పనేం వుంది చెప్పు! ఇక్కడే రిలీవైనా చేయించుకోనూ?

ఆ పనే చేయించుకు రారాదండీ! ఠక్కున అంది సుమిత్ర ముఖం విరిసిన మందారం చేస్తూ

ఆశ్చర్యంగా సుమిత్ర వైపు చూచాడు సుబ్బారావు

ఏం సుమిత్రా! ఎక్కడా యిలా ఊరి మమకారం చూపనే లేదు? ఈ ఊరంతగా నచ్చిందేమిటీ?

అహఁ! నచ్చడమని కాదండీ! బదిలీలు వస్తుంటాయి మనం వెళ్ళిపోతుంటాం కూడా మీ ఉద్యోగ యాత్ర పూర్తి అయేవరకూ ఎన్ని మజిలీలో! తప్పవు కదా? మజిలీలే మన సొంతమని ఎలా అనుకుంటాం!

మరి? ఈ మజిలీలోనే ఎన్ని రోజులుంటాం సుమిత్రా

ఉండమండీ! కానీ గోపాల్‌లాంటి మంచి అబ్బాయి మనకెక్కడ దొరుకుతాడండీ? ఇంత వరకూ ఎక్కడా దొరకనూ లేదు కదా

సుబ్బారావు ఒక నవ్వు నవ్వాడు

పిచ్చిదానా! మజిలీలో కలిసిన మనుషులు మనతో రారు కదా ఎక్కడా? అన్నాడు

నాకు తెలుసండీ! అయితే మజిలీలో అనుకోకుండా మనకు తోడ్పడిన మనిషికి మరచిపోని ఉపకారం చేయకుండా వెళతామా?

చాలా ఆసక్తిగా అర్థవంతంగా సుమిత్ర ముఖంలోకి పరిశీలనగా చూచాడు సుబ్బారావు మౌనంగా

ఇంకేమీ సమాధానం చెప్పలేదు సుబ్బారావు

ఆ రాత్రే హైద్రాబాదు వెళుతూ గోపాల్‌నీ వెంటబెట్టుకు వెళ్ళిపోయాడు

మూడు రోజుల తరువాత సుబ్బారావు ఒక్కడే తిరిగి వచ్చాడు చాలా సంబరంగా అగుపించాడు సుమిత్ర ఆత్రం అంతా యింతా కాదు సుబ్బారావు ఏమీ చెప్పడు బ్రీఫ్‌కేస్ ప్రక్కనేసి శుభ్రంగా స్నానం చేసి వచ్చి కుర్చీలో విశ్రాంతిగా కూర్చుంటూ సుమిత్ర కేసి అప్పుడు చూచాడు మందహాసంతో

ఏమండీ గోపాల్ రాలేదేమి? ఆత్రంగా అడిగింది

ముందో కప్పు స్ట్రాంగ్ కాఫీ తీసుకు రావోయ్! అన్నాడు సమాధానంగా


సుమిత్ర కాఫీ తీసుకు వచ్చి ఇచ్చింది

మనం తెనాలి వెళుతున్నామోయ్! మీ ఊరికి దగ్గరేగా! అన్నాడు కాఫీ సిప్ చేస్తూ

సరేలెండి! గోపాల్ రాలేదేం?

అబ్బ వాడంటే అంత అభిమానం రాశిపోసుకున్నావేం సుమిత్రా! రియల్లీ ఐ వండర్! అంటే ఈ మూడు రోజులు కూడా మన బదిలీ విషయం కన్నా గోపాల్ గురించే నీ బుర్ర బద్దలు కొట్టుకున్నావులా వుందన్న మాట!

నిజమండీ! పాపం! వాడి కుటుంబ విషయాలన్నీ వింటూంటే కడుపు చెరువైపోయిందండీ! అమ్మా నాన్నలు పెద్ద వాళ్ళయి పోయారట! అవిడ ఆ ఇంటా ఈ ఇంటా కూలీనాలీ చేసి సంపాదించాలి వాడి



నాన్నేమో ఇంకా కర్రలు కొడుతూ నాలుగు రాళ్ళు సంపాదిస్తాడట! పెళ్ళి కావలసిన ఇద్దరు చెల్లెళ్ళుట! వీడినేమో చదివించారాయె! ఏదో ఉద్యోగం వస్తుంది వెలగబెడతాడూ అని ఏమండీ! పాపం! మనం కాస్త అలాంటి వారికి సాయం చేస్తే ఒక మంచి పని చేసిన వాళ్ళం కామటండీ!

అందుకేగా వాణ్ణి వెంట తీసుకు వెళ్ళాను

ఏమయిందండీ ఎక్కడేనా చూచారా? సంబరంగా అడిగింది సుమిత్ర

అంత తేరగా దొరికేలా వున్నాయా ఉద్యోగాలు సుమిత్రా! మా బావగారింట వుంచి వచ్చాను గోపాలేమో ప్యూన్ పనైనాసరే చేస్తానన్నాడు బావగారు గట్టిగా ప్రయత్నం చేస్తానన్నారు దొరగ్గానే మనకి తెనాలికే టెలిఫోన్ మెసేజ్ యిస్తారు సరా!

మరి గోపాల్ యింటికి తెలియవద్దటండీ!

తప్పకుండా! ఆ ఏర్పాటు చేస్తాను ఒక నెల జీతమూ వాళ్ళింటికి పంపిస్తాను సరేనా?

మీ మనసు నాకు తెలీకేం లేంది! అంది సుమిత్ర నవ్వుతూ ఆనందంగా

మనం రేపే తెనాలి ప్రయాణం! అంతా రెడీ చెయ్! గ్యాంగ్ కూలీలనీ పంపిస్తాను

లాగే అంది సుమిత్ర

* * * *

సెక్రటరేట్‌లో ప్యూన్ పని దొరికింది గోపాల్‌కు ఆఫీస్ సూపరింటెండెంట్‌కు చాలా అణుకువైన అటెండర్ కావటంతో మకామూ అతనింట్లోనే అయింది

ఉదయం సూపరింటెండెంట్ యింట్లో కావలసిన కొన్ని ముఖ్యమయిన పన్లు మాత్రమే గోపాల్ చేస్తాడు అక్కడే అమ్మగారు కాఫీ యిస్తారు బజారెళ్ళి కూరగాయలు తెచ్చి యిచ్చేక టిఫినూ పెడుతుందావిడ

అయ్యగారి మోటార్ బైక్ మీదే కార్యాలయం వెళతాడు

ఇహ ఇక్కడ అందరికీ పనికి పలికే అటెండరు గోపాల్

గోపాల్! ఇదుగో ఈ ఫైలయ్యగారికిచ్చిరా! ఓ గ్లాసు మంచినీళ్ళివ్వు గోపాల్! ఇదుగో గోపాల్ ఓ మంచి చాయ్ జర్దాపాన్ చార్మినార్ పేక్ తీసుకురా! కాస్త ఈ ఫ్లాస్కులో కాఫీ తీసుకురా గోపాల్!

ఇలా అందరికీ గోపాల నామస్మరణమే!

చివరకు ఏ క్లర్కయినా మేనేజరయినా తమ పై అధికార్లకి నిజంగా చక్కగా పనిచేసే అటెండరూ అంటే గోపాల్ ఒక్కడే సార్! మిగతా అంతా ఉత్తి పని దొంగలు అని రెకమెండ్ చేసే స్థాయికి ఎదిగాడు

ఎవరో ఏదో తెమ్మని పదో ఇరవయ్యో చేత ఎడతారు అవి తెచ్చి యిస్తాడు చిల్లర మిగులుతుంది వాపసవ్వటోతే ఉంచుకోకే అంటారు మధ్యాహ్నం కేరియర్ వస్తుంది అయ్య వారికి అయ్యవారు అప్పటికే నాసా అసీ తాగి స్టేరీగా అన్నం తినరు ఒక్కోమారు అసలుకే తినరు ఎక్కడో లంచ్ ముగించి వచ్చేస్తాడు అది గోపాల్ పాలికే

మరెవరో క్లర్కో యూడీసీయో మేనేజరో ఎకౌంటెంటో ఒరేయ్ గోపాల్! సాయంత్రం మా ఇంటికి రా! ఎక్కడా చిరిగేం పోలేదులే! బావున్నాయి! ప్యాంట్లూ షర్టులూ వున్నాయి తెచ్చుకుందువు అని ఎలుస్తారు

వెడతాడు అవే వేసుకుంటాడు

తానో ప్యూను తనకి స్టేటస్ ప్రశ్నా వాడూ వీడూ ఇచ్చే బక్షీసూ దుస్తులూ ఇనాములూ తీసుకుంటున్నానే అవి కూడా ఏమీ లేదు తన చదువు సంగతి ఎవరిక్కావాలిప్పుడు? వెధవ చదువు అదుంది ఉద్ధరించేదేముంది? ఇప్పుడెంత బాగా సాగిపోతోంది జీవితం!

జీతం మొత్తం యింటికే పంపిస్తున్నాడు

అదపాదదపా తాను కూడబెట్టింది పంపంచేస్తున్నాడు

అమ్మా నాన్నా చెల్లెళ్ళూ వస్తూవుండకుండా రెండు పూటలా తృప్తిగా పుష్టిగా తింటున్నారు శిథిలమయిన కొట్టాన్నే బాగు చేయించుకున్నారు

తనకిక్కడ తిండీ తిప్పలూ దుస్తులూ అన్నీ హాయిగా సాగిపోతున్నాయి

ఇలాగే ఈ జీవితం కడతేర్చు దేవుడా అంతే చాలు! అని వేయి దేవుళ్ళకి మొక్కుకున్నాడు

జీవితాంతం మీకు ఋణపడి వుంటాను అంటూ సుమిత్రా సుబ్బారావులకి దండాలు ధన్యవాదాలు పెడుతూ జాబులు వ్రాశాడు

అలానే మూడేళ్ళు గడిచాయి ఇద్దరి చెల్లెళ్ళ పెళ్ళీ తగినంతలో ముగించేలా చేశాడు

మరో రెండేళ్ళు గడిచింది

జీవితంలో ఐదేళ్ళ సర్వీసు గడిచిపోయింది హైదరాబాద్‌లో

* * * *

సుబ్బారావు మళ్ళీ తెనాలి నుండి ఇంతకు మునుపున్న ఊరికే బదిలీ అయ్యాడు

## నలభీమపాకం



కావలసిన వస్తువులు:

వేయించిన సెనగపప్పు పొడి– 1 కప్పు, పంచదార పొడి– 1 కప్పు, నెయ్యి– 1/2 కప్పు, ఏలకులు– 3, జీడి పప్పు– తగినంత.

### సెనగపప్పు సున్నుండ

తయారు చేయు విధానము

ముందుగా వేయించిన సెనగపప్పు దంచి మెత్తని పొడి (జల్లెడ పట్టి) చేసుకోవాలి. పంచదారను కూడా దంచి మెత్తని పొడి చేసికోవాలి. సెనగ పప్పు పొడిని పంచదార పొడిని ఒక గిన్నెలో కలుపుకొని వుంచవలెను. జీడిపప్పును ముందుగా నెయ్యిలో వేయించి వుంచుకోవాలి. జీడిపప్పును, ఏలకుల పొడిని ఈ మిశ్రమములో వేయాలి. తర్వాత నెయ్యిని బాగా కాచి ఈ మిశ్రమములో పోస్తూ వుండలు చేయాలి. ఈ సున్నుండలు చాలా బాగుంటాయి. వారం రోజులు వరకు నిలువ వుంటాయి.

అర్జా నాగయ్య నాయుడు (నెల్లూరు)

ఆంధ్రసచిత్రవారపత్రిక

మగవంటలు – నల"భీమపాకం" శీర్షికకి–

ఈ కూపన్ తప్పక జత చేయాలి ––––

# "ప్రమోషన్"

సుమిత్ర ఆనందం అంతా యింతా కాదు

ఎందుకే అంత ఆనందం పిచ్చి మొహమా? అడిగాడు సుబ్బారావు

ఎందుకోనండీ! ఆ వూరు తల్చుకొంటే చాలు మన స్వంత ఊరెళుతూన్నంత సంబరంగా వుంటుంది అంది సుమిత్ర

నాకు తెలుసులే! గోపాల్ స్వంత ఊరు కదా అది వాడెప్పుడైనా వస్తాడు చూడవచ్చుననీ! వాడి కుటుంబం గురించి పరామర్శ చేయవచ్చుననీ అంతేనా?

అంతేలెండి అంది సంబరంగా

క్వార్టర్‌లో వచ్చి శుభ్రంగా చేరడం ఆలస్యం సుమిత్ర గోపాల్ అమ్మా నాన్నలని ఇంటికి ఎలిపించుకుంది

వాళ్ళు చెప్పిన విషయాలు విని విస్తుపోయింది సుమిత్ర

వాళ్ళ కళ్ళు నదులై వర్షించాయి ఒక్కసారిగా గాలిపోయిన బెలూన్లలా వడిన వారి శరీరాలు చూసి సుమిత్రకే కడుపు చెరువయింది ఆ పూటకి తానే తిండిపెట్టి సాగనంపింది

ఆఫీసు నుండి సుబ్బారావు రాగానే చెప్పింది

ఇది విన్నారా మీరు? అంటూ-

ఏమిటీ? ఆశ్చర్యంగా అడిగాడు సుబ్బారావు

మన గోపాలు పూర్తిగా మారిపోయాడండీ! వాడు వెనకటి గోపాల్ కాదు వాడో పరమ రాక్షసుడయ్యాడులా వుందండీ!! వాళ్ళమ్మా నాన్నలని వాడు బొత్తిగా విచారించటమే లేదటండీ! వాడెందుకలా మారిపోయాడో! ఏమండీ! వాళ్ళెలాగైనా ఒకసారి ఎలిపించండీ! వాడి సంగతేమో నేనే కనుక్కుంటాను సుమిత్ర కళ్ళల్లో అనుకోకుండా దొర్లే కన్నీళ్ళని చూసి నవ్వుకున్నాడు సుబ్బారావు

ఇదో రకం అనుబంధం కామాల్ను అనుకున్నాడు

ఊ! హైదరాబాద్ గాలి బాగా సోకి ఉంటుంది వాడికి అన్నాడు నిట్టూరుస్తూ

ఇన్నేళ్ళూ లేనిదే ఇప్పుడే సోకిందేమి?

చెప్పలేం సుమిత్రా! కొందరికి వెంటనే వంటబడితే కొందరికి నిదానంగా అంతే గోపాల్ రెండో లిస్టు!

ఏ లిస్టో! వాణ్ణి రప్పించండి! వాడి లిస్టూ జెస్టా నేను వదిలిస్తాను

అలాగే ఫోన్లో మా బావగారితో" మాట్లాడి రప్పిస్తాన్లే అని విశ్రాంతిగా కుర్చీలోకి వళ్ళు వాల్చాడు

సుమిత్ర నిర్లిప్తంగా ఒక చూపు సుబ్బారావు వైపు విసరి వంటింట్లోకి వెళ్ళిపోయింది నిట్టూరుస్తూ

* * * *

తప్పు చేసిన దోషిలా చేతులు కట్టుకొని తల వంచుకు నిలబడ్డాడు గోపాల్

వాకిట్లో మెట్టుకు అనుకుని గోపాల్ అమ్మా నాన్నలు కూర్చోనున్నారు

వాలు కుర్చీలో సుబ్బారావు గోపాల్ వైపే చూస్తూ కూర్చున్నాడు

ముక్కాలి పీట ముందుకు లాక్కుని కూచొని దాడికి సిద్ధమయిన భద్రకాళిలా రుస రుసలాడుతూ సుమిత్ర గోపాల్ వైపు చూచి గొంతు సవరించింది

మాట్లాడవేంరా? ఏం రోగాలం వచ్చిందీ? ఎంచక్కా జీతం జీతం మొత్తం ఇంటికి పంపం చేస్తున్నానమ్మగారూ! మా అమ్మానాన్నల ఋణం తీర్చుకుంటున్నాను అంతా మీ చలువేనమ్మగారూ! అంటూ అహా! ఎంత నక్క వినయం మాటలు వ్రాశావురా మరదంతా ఇప్పుడేమయిందీ అనడుగుతున్నా! అదేం ఆ తల కడిగించుకోనూ ఓపికలేదా? ఆ డ్రెస్సేమిటీ! కాంగ్రెసులో చేరిపోయావేమి! తిండే తినడంలేదా? అలా పీక్కుపోయావూ! బాలే! హైదరాబాదు కదూ! పెద్ద పెద్ద అలవాట్లే అబ్బి వుంటాయి! అవునా? అందుకే ఈ విపరీతాలు! అలా చూడరా మీ అమ్మానాన్నల్ని! ఏం! ఏం పలుకవేం? చెప్పరా! నీ జీతమంతా ఏమౌతూంది? ఏం చేస్తున్నావు? అపరచండిలా తీవ్ర స్వరంతో ప్రశ్నల పరంపర వర్షించింది సుమిత్ర

మౌనంగా వంచిన తలెత్తి సుమిత్ర వైపు చూచాడు గోపాల్ ఆ చూపుల్లో భయమూ లేదు ఆందోళనా లేదు కానీ చెప్పరాని ఆవేదన మాత్రం పొంగి దూకుతూంది కాస్సేపు అలానే సుమిత్ర వైపు చూస్తున్న గోపాల్ కళ్ళల్లో నీళ్ళు కదిలాయి

పరుగున వెళ్ళి సుమిత్ర కాళ్ళ మీద పడి బోరున ఏడ్చేశాడు

అమ్మగారూ! నా తప్పేమీ లేదండమ్మగారూ! నాకు ప్రమోషన్ వచ్చింది! ఆః ప్రమోషన్ ప్ర మో షన్ అంటూ పిచ్చిగా ఏడుస్తూ నవ్వాడు గోపాల్

సుమిత్రా సుబ్బారావు ఆశ్చర్యపోయారు

ఒక్క క్షణం తర్వాత సుమిత్ర గోపాల్ తలనిమురుతూ తలెత్తి చూచింది

ప్రమోషన్ వస్తే ఇంకా సంబరపడాల! జీతం పెరిగి లాభపడాలి! ఇదేమిట్రా ఈ తపన గోపాల్? అడిగింది

నేను అటెండరుగా వుంటే అందరూ ఆదరించే వారమ్మగారూ! నౌకరుగా వాళ్ళ కేరియర్లు మోసాను అన్నం టిఫినూ కాఫీలూ ఎక్ట్రాలూ పాత దుస్తులూ అన్నీ ఫ్రీగా వచ్చేవి నాకు నౌఖర్‌గా స్టేటస్ ఉండేది కాదు అన్నీ నిర్మొహమాటంగా పుచ్చుకొనేవాణ్ణి! జీతం మొత్తం ఇంటికి పంపగలిగేవాణ్ణి కాని కాని అమ్మగారూ! నేను బాగా చదువుకున్నానని మా బాస్‌గారికి తెలిసిపోయింది బలవంతంగా ప్రమోషన్ అప్లై చేయించారు రెకమెండ్ చేసారు క్లర్కుగా ప్రమోషన్ వచ్చేసింది క్లర్కుల దగ్గర క్రింద నేల మీద కూర్చునే నేను వాళ్ళ ప్రక్క కూర్చోవలసి వచ్చింది మరి టిఫన్లు కాఫీలు కేరియర్లు నాతో తెప్పించుకోరుగా! పాత దుస్తులు ఇవ్వరుగా! క్లర్కుగా నాకో స్టేటస్ వచ్చేసి ఓ ఇల్లు అద్దెకి తీసుకోవలసి వచ్చె! రెండు పూట్ల భోజనం ఒక పూటైనా టిఫన్ నా క్లర్కు జీతం ఆ హైదరాబాద్‌లో నా జీవితానికే సరిపోయె నేనింకేం పంపగలనమ్మగారూ! చెప్పండి! నా తప్పేమో చెప్పండమ్మగారూ! సుమిత్ర కాళ్ళ మీద కన్నీళ్ళ వర్షం కురిపించాడు

సుబ్బారావు నిట్టూర్చాడు

తప్పు నాది సుమిత్రా! ఓ గుమాస్తా పని యిక్కడే యిప్పించి వుంటే సరిపోయేది అప్పుడవకాశాలు లేకే అక్కడికి తీసుకువెళ్ళాను తీరా వాడి ప్రమోషన్ వాడి పాలిట శాపమైంది అన్నాడు బాధగా

నేనేమో అనుకున్నారా గోపాల్! సరేలే బాధపడకు! చిన్నగా యిక్కడకే బదిలీ అయ్యే ప్రయత్నం చేస్తారులే మీ అయ్యగారు అంటూ సముదాయించింది సుమిత్ర

గోపాల్ మౌనంగా లేచి బయటికి వెళ్ళిపోయాడు

వాడి అమ్మానాన్నలు అర్థంకాని శూన్యంలోకి చూస్తూ వుండిపోయారు

